భువనగిరి పార్లమెంట్
బీఆర్ఎస్ అభ్యర్థిగా క్యామ మల్లేశ్

- ప్రకటించిన అధినేత కేసీఆర్..
- బీసీ వర్గాల్లో మంచి పట్టున్న నేతగా మల్లేశ్‌కు గుర్తింపు

బయోడేటా...

పేరు : క్యామ మల్లేశ్
భార్య: జంగమ్మ
కుమారుడు : అంజన్‌కుమార్
కుమార్తెలు : ప్రియాంక, అవంతి, అరోణి,
స్వగ్రామం : శేరిగూడ, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ...
ప్రస్తుత నివాసం : వనస్థలిపురం.
విద్యార్హతలు : ఇంటర్మీడియట్

ఇబ్రహీంపట్నం, మార్చి 23 : భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థిగా ఇబ్రహీంపట్నంకు చెందిన క్యామ మల్లేశ్‌ను పార్టీ అధినేత కేసీఆర్ ప్రకటించారు. ఇక్కడ బరిలో నిలిపే అభ్యర్థి కోసం పార్టీ అధినేత కేసీఆర్ అన్ని రకాలుగా ఆలోచించిన మీదట క్యామ మల్లేష్ అభ్యర్థిత్వానికి ఒకే చెప్పారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని శేరిగూడ గ్రామానికి చెందిన క్యామ మల్లేశ్ గతంలో కాంగ్రెస్‌లో అనేక పదవులు నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్‌తో పాటు ఆయన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా పనిచేశారు. 2014లో ఇబ్రహీంపట్న నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసి ఆయన ఓడిపోయారు. అనంతరం ఆయన కాంగ్రెస్‌తో విభేదించి 2018లో బీఆర్ఎస్‌లో చేరారు. అప్పటినుంచి పార్టీలో క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా పనిచేసి పార్టీ అధినేత కేసీఆర్ మన్ననలు పొందారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంతోపాటు ఆయనకు బీసీ వర్గాల్లో మంచి పట్టుంది. ఆయన కుటుంబానికి రాజకీయ నేపథ్యం లేకపోయినా స్వతహాగా పోరాట పటిమ కలిగిన నాయకుడు. బీసీలతో పాటు ఆయన సామాజికవర్గం అభివృద్ధి కోసం ఎంతగానో కృషిచేశారు. మల్లేశ్ స్వగ్రామమైన శేరిగూడలో మొదటిసారి ఆయన పంచాయతీ సభ్యుడిగా పోటీచేసి గెలుపొందారు.

భగత్‌సింగ్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

మాజీ ఎమ్మెల్యే రాజారెడ్డి

జనగామ చౌరస్తా, మార్చి 23 : దేశానికి స్వాతంత్ర్యం కోసం పోరాడి అమరుడైన, విప్లవవీరుడు భగత్‌సింగ్‌ను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే, సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ రాజారెడ్డి కోరారు. భగత్‌సింగ్ 93వ వర్ధంతిని శనివారం జనగామలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించారు.రాజారెడ్డి మాట్లాడుతూ అధ్యయనం, ఆచరణతో దేశంలోని యువతరాన్ని ఒక తాటిపైకి తీసుకొచ్చి బ్రిటిష్ వారి పాలనను అంతమొందించేందుకు పోరాడారని గుర్తు చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మతతత్వ విధానాలతో పాలన కొనసాగిస్తున్నదని విమర్శించారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ నాయకులు సొప్పరి సోమయ్య, పుప్పాల ఐలయ్య, యాకూబ్, దయా, నగేశ్, సుదర్శన్, వీరస్వామి, నాగరాజు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రాజారెడ్డి

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫ్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043.
NTW-323227

SERVICES

★మీరు కోర్టు కేసులతో బాధ పడుతున్నారా? NOC ఇబ్బందులు ఉన్నాయా? మీ కేసులు మీరే వాదించుకోండి. మేము మీకు న్యాయ సలహాలు ఇస్తాము. GLS, L.B.Nagar, Hyd. 7893011777.
NT-311873

WANTED

jobs Apply Now!

★Wanted Pharmacist, Personal Assistant, Nursing staff for a reputed Hospital Walk in Interview 25-03-2024, Cont: 7337313271, 9949499959.
NTW-00

★HNK లగ్జరీ ఎంటర్ ప్రైజెస్ వెయ్యి స్తంభాల గుడి ప్రక్కన Air Coolor & ఫర్నిచర్ షాపులో పని చేయడానికి సెల్స్ గర్ల్స్, సెల్స్ బాయ్స్, సూపర్ వైజర్, హెల్పర్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర:9347881523.
NTW-321500

★BS ఇన్‌ఫ్రా డెవలపర్స్ కంపెనీలో పనిచేయుటకు చురుకైన రిసెప్షనిస్ట్, బిజినెస్ డెవలపర్స్, అసిస్టెంట్ మేనేజర్స్, జనరల్ మేనేజర్స్ (స్త్రీలు/పురుషులు) అర్జెంటుగా కావలెను. VRS వారికి కూడా ప్రాధాన్యత ఇవ్వబడును. Cell: 7799777394
NTW-321499

★ఇంటర్, డిగ్రీ చదివి ఖాళీగా ఉన్న వారికి కంప్యూటర్ & ఇంగ్లీష్ కోర్సులు నేర్పి, కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు చూపించబడును. 7997997364/5.
NT-327958

శ్రీ లక్ష్మి గణపతి రియల్ ఎస్టేట్స్

★రామన్నపేటలో 204 G+2, 95 Lakhs, 204 కమ్షియల్ 1.65 Co., 181 ఓపెన్ ప్లాట్ 60 Lakhs, 25 గజాల కమ్షియల్ 16 Lakhs, ఓపెన్ 4 ప్లాట్స్, 20 గజాలు, 153 గజాలు, 1.50 Co.,. Cell: 9912244025, 9292104080.
NTW-323176

HMDA & RERA PLOTS

★3-5 సంవత్సరాలలో Future City బీబీనగర్‌లో 200 ఎ॥ AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA & RERA ప్లాట్లు 60% లోన్‌తో గేటెడ్ కమ్యూనిటీలో కలవు: 8109994456.
NT-320386

HOUSE FOR SALE

★కాజీపేట, సిద్దార్థ నగర్, స్ట్రీట్ నెం.5లో గల H.No. 1-1-909, (181 Sq. Yards. ఇల్లుతో కలిపి) అమ్మబడును. సెల్: 8106019882, 8096677123.
NTW-323177

CHANGE OF NAME

★I, K.LAKSHMI (Old Name), W/o. GOLI NAVEEN REDDY, R/o. H.No. 55-2-466, Sathya Sai Colony, Rd No.7, Opp. KU Police Station, Bheemaram, Dist. Hanamkonda, T.S.- 506015, India. have Changed My Name to GOLI LAXMI (New Name) and solemnly declare.
NTW-5695

★I, MOHAMMED SAIFUZZAMAM, R/o. 19-10-345/1/1, Rekula Gadda, Shambunipet, Rangashaipet, Warangal, TS. Changed My Name as MOHAMMED SAIFUZZAMA, S/o. Mohammed Haji Aslam.
NT-328444

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

అంగన్‌వాడీ కేంద్రాలను వినియోగించుకోవాలి

- ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లావణ్య
- జిల్లాలోని అంగన్‌వాడీ సెంటర్లలో ఘనంగా పోషణ పక్షోత్సవాలు

కొడకండ్ల : రామవరంలో అంగన్‌వాడీ టీచర్లతో తల్లులు, చిన్నారులు

రఘునాథపల్లి, మార్చి 23 : అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషక విలువలతో కూడిన ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లావణ్య సూచించారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన 'పోషణ్ పక్వాడ'లో ఆమె మాట్లాడారు. గర్భిణులు, తల్లులు చిరుధాన్యాలు, ఆకుకూరలను ఆహారంలో తీసుకోవడం ద్వారా రక్తహీనత నుంచి బయటపడవచ్చన్నారు. పుట్టిన బిడ్డకు తల్లి పాలే శ్రేయస్కరమని లావణ్య అన్నారు. దీనిపై అంగన్‌వాడీ టీచర్లు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కవిత, ఏఎన్ఎం ధనలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్ శ్రీలత, సిబ్బంది కవిత, రేణుక, రాజమణి పాల్గొన్నారు.

లింగాలఘనపురంలో..

లింగాలఘనపురం : చిన్నారులు చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హంసమ్మ అన్నారు. మండలంలోని వనపర్తి అంగన్‌వాడీ కేంద్రాన్ని శనివారం ఆమె పరిశీలించి మాట్లాడారు. చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం అందిస్తున్నట్లు ఆమె వివరించారు. దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు గంగ, రేణుక, ఉమ పాల్గొన్నారు.

తరిగొప్పలలో..

తరిగొప్పల : రక్తహీనత నివారణకు గర్భిణులు, బాలింతలు పోషకాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీవో రమాదేవి అన్నారు. శనివారం మండలంలోని అంకుషాపూర్ రైతు వేదిక భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆహారంలో చిరుధాన్యాలతోపాటు ఆకుకూరలు, పాలు, కోడిగుడ్లు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కిష్టయ్య, ఆరోగ్య ఉపకేంద్రం డాక్టర్ గాయత్రి, ఏసీడీపీవో విక్టోరియా, ఏఎన్ఎం అన్నపూర్ణ, గ్రామ కార్యదర్శి రవీందర్, కారోబార్ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

స్టేషన్ ఘన్‌పూర్ : అంగన్‌వాడీ సెంటర్లో ప్రీ స్కూల్‌తో చిన్నారులకు విద్య అందుతున్నదని యూపీఎస్ హెచ్ఎం వెంకటయ్య అన్నారు. శనివారం మండలంలోని మీదికొండ ఒకటో అంగన్‌వాడీ సెంటర్లో నిర్వహించిన పోషణ పక్షోత్సవ ముగింపు సమావేశానికి పాఠశాల హెచ్ఎం వెంకటయ్య, ఉపాధ్యాయుడు ప్రకాశ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ సెంటర్లలో పిల్లలకు పౌష్టికాహారంతోపాటు ప్రీ స్కూల్ విద్య లభిస్తున్నదన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపి ప్రభుత్వ సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా రాధిక పాల్గొన్నారు.

కొడకండ్లలో..

కొడకండ్ల : పోషకాహారంతోనే అందరూ ఆరోగ్యంగా ఉంటారని తహసీల్దార్ అంజయ్య, డాక్టర్ హరికృష్ణ, డీడబ్ల్యూవో జయంతి అన్నారు. శనివారం మండలంలోని రామవరంలోని రైతువేదికలో పోషణ పక్వాడ ముగింపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తహీనత నివారణకు పోషకాహారం తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరళ పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి : మహిళలు బాగుంటేనే సమాజం బాగుంటుందని ఐసీడీఎస్ డీడబ్ల్యూవో జయంతి అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన పోషణ్ పక్వాడ్‌లో ఆమె మాట్లాడారు. గర్భిణులు, బాలింతలు ఆకుకూరలతోపాటు చిరుధాన్యాలు తీసుకోవాలన్నారు. పౌష్టికాహారంతోనే బాలింతలు, గర్భిణులు రక్తహీనత నుంచి బయటపడుతారన్నారు. ఎంపీడీవో రాములు, సూపరింటెండెంట్ పుష్పలత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు మల్లేశ్వరి, తహేరబేగం పాల్గొన్నారు.

జఫర్‌గఢ్‌లో..

జఫర్‌గఢ్ : అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల స్పెషలాఫీసర్ మనోహర్ కోరారు. మండల కేంద్రంలోని రైతువేదిక భవన్‌లో శనివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మెనూ ప్రకారం పోషక విలువలున్న ఆహారాన్ని గర్భిణులు, బాలింతలు, పిల్లలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అనిత, ఎంపీడీవో సుమన్, తహసీల్దార్ ఆంజనేయులు పాల్గొన్నారు.

రఘునాథపల్లి : మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లావణ్య

లింగాలఘనపురం : మాట్లాడుతున్న సూపర్‌వైజర్ హంసమ్మ

తరిగొప్పల : అంకుషాపూర్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న మహిళలు

స్టేషన్‌ఘన్‌పూర్ : మీదికొండలో పరిశీలిస్తున్న ఉపాధ్యాయులు

పాలకుర్తిలో మాట్లాడుతున్న డీడబ్ల్యూవో జయంతి

జఫర్‌గఢ్‌లో మాట్లాడుతున్న మనోహర్

బీఎస్పీ నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు

జనగామ చౌరస్తా, మార్చి 23 : జనగామ నియోజకవర్గానికి చెందిన బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) నాయకులు శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సమక్షంలో గులాబీ కండువాలు కప్పుకున్నారు. బహుజన వాదం-తెలంగాణ వాదం రెండూ ఒక్కటేనని, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తోనే తెలంగాణ సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందనే నమ్మకంతో బీఆర్ఎస్‌లో చేరినట్లు వారు తెలిపారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో తూడి సుజయ్, బక్క మారయ్య, రామగళ్ల విజయ్, గొల్లూరి సంతోష్‌కుమార్, వంగపల్లి వినోద్‌కుమార్, బక్క సునీల్, అందె ప్రశాంత్, విజయ్‌భాస్కర్, ఆంజనేయులు, నరేశ్, కరుణాకర్, శశి కుమార్, రంజిత్ ఉన్నారు.


ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బీఎస్పీ నాయకులు

భూ సమస్యల పరిష్కారానికి సర్కారు కృషి

కాంగ్రెస్ కిసాన్‌సెల్ నేత కోదండరెడ్డి

మృతుడి కుటుంబాన్ని పరామర్శిస్తున్న కోదండరెడ్డి

బచ్చన్నపేట, మార్చి 23 : రైతులకు సంబంధించి భూసమస్యల పరిష్కారానికి రాష్ట్ర పభుత్వం పరిష్కరించేందుకు కృషి చేస్తుందని, ఇందుకోసం ప్రణాళికలు రూపొందిస్తున్నదని కాంగ్రెస్ కిసాన్‌సెల్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి అన్నారు. మండలంలోని పడమటికేశ్వాపూర్‌కు చెందిన రైతు రఘుపతి ఆత్మహత్య చేసుకున్న నేపథ్యంలో శనివారం మృతుడి కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. పలు గ్రామాల్లో రైతులకు సాదాబైనామా సమస్య ఉందని, కొందరికి పట్టాదారు పాస్‌పుస్తకాలు రాలేన్నారు. వీటి పరిష్కారానికి సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేశారని కోదండరెడ్డి తెలిపారు. భూసమస్యలుంటే రైతులు ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తుందని, ఎవరూ ఆత్మహత్యలకు పాల్పడొద్దని ఆయన కోరారు. రైతు రఘుపతి వద్ద డబ్బులు తీసుకుని ఆయన ఆత్మహత్యకు కారణమైన సీనియర్ అసిస్టెంట్ సుమన్, సర్వేయర్ రవీందర్‌పై శాఖా పరంగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు. దీనిపై రెవెన్యూ మంత్రి ఓఎస్‌డీతో ఫోన్‌లో మాట్లాడారు. అనంతరం తహసిల్ కార్యాలయాన్ని పరిశీలించి భూ సమస్యలు, ప్రత్యేక డ్రైవ్‌లో పరిష్కరించిన వాటి వివరాలు తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వంచ వెంకట్‌రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పిన్నింటి నారాయణ రెడ్డి, నాయకులు ఆల్వాల ఎల్లయ్య, చెరుకూరి శ్రీనివాస్ ఉన్నారు.

నేడు దేవరుప్పలకు మాజీ మంత్రి హరీశ్‌రావు

దేవరుప్పుల, మార్చి 23: మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఆదివారం మండల కేంద్రానికి వస్తున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్థానిక బీఆర్ఎస్ కార్యాలయంలో మాజీ మంత్రి, పాలకుర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు నిర్వహించే ముఖ్య నాయకుల సమావేశంలో హరీశ్‌రావు పాల్గొంటారని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల నాయకులు, ప్రజాప్రతినిధులు, క్రియాశీల కార్యకర్తలు హాజరుకావాలని దయాకర్ కోరారు


స్టేషన్‌ఘన్‌పూర్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

'పది' పరీక్షకు 6,692మంది విద్యార్థులు హాజరు

జనగామ చౌరస్తా, మార్చి 23 : జిల్లాలో పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. శనివారం నిర్వహించిన గణితం పరీక్షకు 6,698మంది రెగ్యులర్ విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా వీరిలో 6,692 మంది మాత్రమే పరీక్ష రాశారు. మిగతా ఆరుగురు గైర్హాజరు అయినట్లు జిల్లా విద్యాశాఖాధికారి కే రాము తెలిపారు. నాలుగో రోజు పరీక్షకు 99.91 హాజరు శాతం నమోదైనట్లు ఆయన పేర్కొన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ బాలికల ఉన్నత పాఠశాలను కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పరిశీలించారు. బచ్చన్నపేట మోడల్ స్కూల్, జడ్పీహెచ్ఎస్, నర్మెట మోడల్ స్కూల్, జడ్పీహెచ్ఎస్‌తోపాటు జనగామ పట్టణంలోని సెయింట్ పాల్స్, ఏకశిల హైస్కూల్‌ను రాము సందర్శించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 23 : మండల కేంద్రంలో ఆటో, రెండు బైకులు ఢీ కొన్న సంఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన ప్రకారం.. శనివారం శివునిపల్లికి చెందిన చిన్న ప్రవీణ్, పామునూరుకు చెందిన బొమ్మినేని రవీందర్‌రెడ్డి వేర్వేరుగా బైక్‌లపై వస్తూ ఆటోను ఢీకొన్నారు. ఈ ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. బాధితులను చికిత్స కోసం 108 వాహనంలో ఈఎంటీ హరికృష్ణ, పైలెట్ శ్రీనివాస్ వరంగల్‌లోని ఎంజీఎం దవాఖానకు తరలించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కొడకండ్ల, మార్చి 23 : మండలంలోని రామన్నగూడెం శివారులో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి శనివారం మృతి చెందాడు. ఎస్సై శ్రావణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ జిల్లా రాయపర్తి మండలం ఆరెగూడేనికి చెందిన ఎంగిలి యాకయ్య(54) గురువారం మండలంలోని రామవరంలో బంధువు అంత్యక్రియలకు హాజరై టీవీఎస్ ఎక్సెల్ వాహనంపై స్వగ్రామానికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో రామన్నగూడెం శివారులో ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీకొన్న యాకయ్య తీవ్రంగా గాయపడ్డాడు. బాధితుడిని చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని దవాఖానకు తరలించగా శనివారం మృతి చెందాడు. మృతుడి కుమార్తె అనూష ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రావణ్‌కుమార్ తెలిపారు.

ట్రాన్స్‌ఫార్మర్‌లో కాపర్‌వైర్ చోరీ

జనగామరూరల్, మార్చి 23 : ట్రాన్స్‌ఫార్మర్‌ను ధ్వంసం చేసిన దుండగులు అందులోని కాపర్‌వైరును చోరీ చేసిన ఘటన శనివారం మండలంలోని వడ్లకొండలో వెలుగు చూసింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వడ్లకొండలోని వంగాల మల్లారెడ్డి వ్యవసాయ బావి వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు శుక్రవారం రాత్రి ధ్వంసం చేశారు. అందులోని కాపర్‌వైరును చోరీ చేశారు. దీంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడడంతో పంటలకు మోటర్ల ద్వారా నీరు పెట్టలేక రైతులు ఇబ్బందిపడుతున్నారు. పోలీసులు పరిశీలించి దుండగులను గుర్తించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 23 : మండలంలోని తాటికొండకు చెందిన మునిగెల రాహుల్ ఇటీవల మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి శనివారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ మారపాక రాములు పాల్గొన్నారు.


ఆర్థిక సాయం చేస్తున్న సుధీర్‌రెడ్డి

వైభవంగా తిరుమలనాథుడి కల్యాణం

స్వామివారిని దర్శించుకున్న భక్తులు

ఉత్సవమూర్తులను తీసుకొస్తున్న వేద పండితులు

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 23 : మండల కేంద్రంలోని తిరుమలనాథ స్వామి ఆలయంలో స్వామివారి కల్యాణం కన్నుల పండువగా జరిగింది. బస్టాండు సమీపంలోని పురాతన తిరుమలనాథ స్వామి ఆలయంలో ఈ నెల 17 నుంచి బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో శనివారం స్వామి వారి కల్యాణాన్ని వేదపండితులు ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులు తమ కోర్కెలు నెరవేర్చాలని స్వామివారిని వేడుకున్నారు. ఆలయ అభివృద్ధి దాత కలకోట రంగాచార్యుల నేతృత్వంలో నిర్వహించిన వేడుకల్లో జీడికంటి వరుణాచార్యులు, వెంకటశేషాచార్యులు, వెంకట నర్సింహాచార్యులు, రామనర్సింహాచార్యులు, కలకోట శేషాచార్యులు పాల్గొన్నారు.

కుంభం మధు దంపతులు స్వామి వారికి పట్టువస్త్రాలతోపాటు, బంగారు పుస్తెలు అందించి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ డీ వెంకటేశ్వర్లు, గన్ను శ్రీనివాస్, గన్ను నర్సింహులు, కొలిపాక సతీశ్, కుంభం మధు, సరాబు అంజనేయులు, తెల్లాకుల రామకృష్ణ, గౌరిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.

తహసిల్, ఎంపీడీవో ఆఫీసుల తనిఖీ

భూసమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశం

రికార్డులు పరిశీలిస్తున్న షేక్‌రిజ్వాన్‌బాషా

లింగాలఘనపురం, మార్చి 23 : మండల కేంద్రంలోని తహసిల్, ఎంపీడీవో కార్యాలయాలను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధరణి పోర్టల్‌లో తలెత్తిన భూ సమస్యలపై తహసీల్దార్ వినయలతతో ఆయన సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలపై రైతులు 'ధరణి'లో దరఖాస్తు చేసుకున్న వివరాలను పరిశీలించి త్వరితగతిన క్లియర్ చేయాలని కోరారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం చేపట్టిందన్నారు. మరోవైపు ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పార్లమెంట్ ఎన్నికల ఏర్పాట్లపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులతో కలెక్టర్ చర్చించారు.

శనేశ్వరుడి విగ్రహానికి పూజలు చేస్తున్న అర్చకులు

శనేశ్వరుడికి ప్రత్యేక పూజలు

కొడకండ్ల, మార్చి 23 : శని త్రయోదశి సందర్భంగా మండల కేంద్రంలోని శనేశ్వరుడి ఆలయంలో వంశపారంపర్య పూజారులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారులు పిండిప్రోలు నాగదక్షిణ మూర్తి, మౌర్య ఆధ్వర్యంలో మూలమంత్ర జపంతోపాటు శని భగవానుడి విగ్రహానికి నువ్వుల నూనెతో అభిషేకం చేశారు. పూజారులు మాట్లాడుతూ శనిగ్రహ దోష నివారణకు పలు జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఇక్కడికి వచ్చి స్వామివారికి పూజలు చేస్తున్నారని వివరించారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

రఘునాథపల్లి, మార్చి 23 : షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైన ఘటన మండలంలోని ఖిలాషాపురంలో చోటుచేసుకుంది. స్థానికులు, బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. ఖిలాషాపురానికి చెందిన బండి శంకర్-పద్మ దంపతులు అద్దె ఇంట్లో ఉంటున్నారు. ఈ క్రమంలో శనివారం షార్ట్ సర్క్యూట్ ఏర్పడి మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన శంకర్, పద్మ బయటకు రావడంతో పెనుప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఇంట్లోని సామగ్రి దగ్ధమైంది. దీంతో సుమారు రూ.80 వేల ఆస్తి నష్టం జరిగిందని బాధితుడు ఆవేదనతో తెలిపాడు.

బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

ఇల్లు దగ్ధంతో రోడ్డున పడిన శంకర్, పద్మ కుటుంబాన్ని విద్యుత్ శాఖ లైన్ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్ పరామర్శించారు. 25 కిలోల బియ్యంతో పాటు నిత్యావసర వస్తువులు అందించారు. పరామర్శించిన వారిలో మాజీ సర్పంచ్ ముప్పిడి శ్రీధర్, విద్యుత్ సిబ్బంది బక్క ఉపేందర్, లైన్‌మెన్ వెంకటయ్య, సందర్, తాడూరి నర్సయ్య, కొమురయ్య ఉన్నారు.

బీజేపీ పాలనకు వ్యతిరేకంగా జనగామలో ఆందోళన నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

మోదీ నిరంకుశత్వంపై నిరసన వెల్లువ

- ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ అక్రమ అరెస్ట్‌పై